తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
06 అక్టోబర్ 2025
పేజీలు : 8

# బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామరక్ష

## ఎల్లారెడ్డి నియోజకవర్గ గాంధారి మండలంలోని కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు



**సదాశివ నగర్ అక్టోబర్ 5 (జనం సాక్షి)** గాంధారి మండలంలో నిర్వహించిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బీజేపీ నుంచి బీఆర్ఎస్ లో చేరిన నాయకులు, కార్యకర్తలు. అనంతరం మాట్లాడుతూ.. ఉద్యమకారుడు తానాజీ గారు బీజేపీకి వెళ్లి తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరినందుకు వారికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. వారితోపాటు చేరిన 150 మంది మాజీ సర్పంచులు, ఎంపీటీసీలకు బీఆర్ఎస్ తరపున స్వాగతం పలుకుతున్నాను. రాష్ట్ర ప్రజలకు స్పష్టత వచ్చేసింది. మళ్లొచ్చే ప్రభుత్వం ఏదని ఎవరిని అడిగినా బీఆర్ఎస్ పక్కా అని అంటున్నారు. రెండేళ్లు గడిచిపోయింది, ఉన్నది ఇంకా రెండేళ్లు. మనమందరం కలిసికట్టుగా పనిచేస్తే మళ్ళీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎగిరేది బీఆర్ఎస్ జెండానే. బిజెపి దేశం కోసం ధర్మం కోసం అంటూ డైలాగులు కొట్టింది. మోడీ గారు సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటారు. కానీ వాస్తవంగా జరిగింది ఏంటి అంటే సబ్కా వికాస్ కాదు ఓ పూర బక్ వాస్ బిజెపి పేద ప్రజల, రైతుల పక్షాన ఉండదు. దళితుల పక్షాన ఉండదు. కేవలం నార్త్ ఇండియా వైపే ఉంటుంది. తెలంగాణ దేశంలో లేదా? ఎందుకు తెలంగాణకు నిధులు ఇవ్వరు అని అడుగుతున్నాను. ఎందుకు బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామరక్ష అంటే.. జాతీయ పార్టీలు తెలంగాణకు అన్ని విధాల అన్యాయాలే చేస్తాయి. నిజాంబాద్ జిల్లా కందకుర్తి దగ్గర గోదావరి నది తెలంగాణలోకి ప్రవేశిస్తుంది. తెలంగాణ గుండా ప్రవహించి ఆంధ్రాలో కలుస్తుంది. 2027 గోదావరి పుష్కరాలకు ఇదే బిజెపి ఆంధ్రకు 100 కోట్లు ఇచ్చింది. 8 ఎంపీలను గెలిపించిన తెలంగాణకు గుండు సున్నా ఇచ్చింది తెలంగాణలో గోదావరి నది లేదా? ఎందుకు గోదావరి పుష్కరాలకు నిధులు ఇవ్వడం లేదు బిజెపి. ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ గెలిచింది కాబట్టి, ప్రాంతీయ పార్టీ కాబట్టి ఢిల్లీ మెడలు వంచింది.. అదే తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలిచి ఉంటే ఢిల్లీలో బిజెపి మెడలు వంచి నిధులు తీసుకొని వచ్చేది. 157 మెడికల్ కాలేజీలను కేంద్రం ప్రకటిస్తే ఒక్క మెడికల్ కాలేజ్ తెలంగాణకు ఇవ్వలేదు. 10 ఏళ్లలో కేసీఆర్ గారి నాయకత్వంలో దేశానికే ధాన్యాగారంగా తెలంగాణ ఎదిగింది.

మిగతా 4లో

## సైదాపూర్ మండల కేంద్రంలో

# భారీ వర్షం..

## నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు



**సైదాపూర్ అక్టోబర్ 5( జనంసాక్షి)** సైదాపూర్ మండలంలో భారీ వర్షం కురవడంతో పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం కలిగింది. గ్రామాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వర్షం కురవడంతో పలు చోట్ల వర్షపు నీరు ఇండ్లలోకి చేరింది. మురికి కాలువ శిథిల వ్యవస్థలు ఉండడం వల్ల వరద నీరు రోడ్డుపైకి రావడంతో రహదారులపై నీరు నిలవడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్య గురించి ప్రభుత్వ అధికారులకు, ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని సైదాపూర్ గ్రామస్తులు తెలుపుతున్నారు. ముఖ్యంగా వర్షాలు పడే లోతట్టు ప్రాంతమైన జంట గ్రామాల దారులు పూర్తిగా నీటితో మునిగిపోయాయి. పాత బస్టాండ్, సైదాపూర్ , ఐదో వార్డు, ఆరవ వార్డు పదవ వార్డు ఇండ్లలోకి వర్షపు నీరు చేరి నిత్య అవసర సరుకులు తడిసి ముద్దయినాయి . మాజీ వార్డ్ మెంబర్ భువనగిరి అనిల్ మాట్లాడుతూ వర్షం కురిసి ప్రాంతాల ప్రజలు అవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు సూచించారు. ఈ ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసే సమయంలో అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి ఎవరూ బయటకు రావొద్దని సూచించారు.



## క్రికెట్ టోర్నమెంటు లో విజేతగా మణికంఠ పౌల్ట్రీ ఫార్మ్

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 5,(జనం సాక్షి ) :** ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలో గత నెల రోజుల నుండి సాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఆదివారం నాడు ఫైనల్ మ్యాచ్ జరిగింది. టోర్నమెంట్లో ఆరు టీం పాల్గొనగా శ్రీ మణికంఠ పౌల్ట్రీ ఫార్మ్ కేశపూర్ విజేతగా నిలిచి కప్పు కైవసం చేసుకున్నారు. రన్నర్ గా మూలరాంపూర్ గ్రామానికి చెందిన లగన్ టీం నిలిచింది. గెలిచిన టీం లకు ఆర్గనైజర్ ప్రవీణ్ సికిందర్, ఏఓ రాజేందర్ చేతుల మీదుగా కప్పులు అందించారు. ఈ సందర్భంగా ఏవో రాజేందర్ శుభాకాంక్షలు తెలుపుతూ, యువకులు క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ధండి మాజీ ఉప సర్పంచ్ బట్టు శేఖర్, యూత్ లీడర్ అఖిల్ , మేనేజ్మెంట్ మజ్ను, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ సెంటర్'లో

# ఆగని అక్రమ వసూళ్ల

## పట్టించుకోని అధికారులు




**కమ్మర్పల్లి 05 అక్టోబర్ (జనంసాక్షి)** మండలంలో మీసేవ నిర్వాహకుల అక్రమ వసూలకు అడ్డాగా మారింది. మీసేవ కేంద్రాల్లో అవినీతి జరుగుతుందని తెలిసినా స్థానికంగా ఉండే రెవెన్యూ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. దీంతో మీ సేవ నిర్వాహకుల అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. కమ్మర్ పల్లి మీ సేవా నిర్వాహకులు అధిక వసూళ్లకు పాల్పడుతున్న అధికారులు పట్టించుకోక పోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి,మీ సేవ నిర్వాహకులపై చర్యలు చేపడితే అధిక వసూళ్లకు పాల్పడరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మీసేవ కేంద్రాల అక్రమ వసూలు అధికారుల దృష్టిలో ఇదంతా మామూలేగా అన్నట్లు ఉంది. అందువల్లే అవినీతి జరుగుతున్న వారు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మీసేవ కేంద్రాల నిర్వాహకులు వివిధ పనుల కోసం వచ్చే ప్రజల దగ్గర రశీదు మీద ఉన్న ధర కంటే ఎక్కవ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇతర వినియోగదారుల పనులను పక్కన పెట్టి దళారుల పనులను ముందుగా చేస్తున్నారు. అంతే కాకుండా రాష్ట్ర, కేంద్ర పథకాలను ఆసరాగా తీసుకొని ప్రజల నుంచి డబ్బులు కాజేస్తున్నారు.

**మీసేవా కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కరువు**

మీసేవా కేంద్రాలపై అధికారుల తనిఖీలు చేయడం లేదు. తనిఖీలు చేసిన నామమాత్రపు తనిఖీ నిర్వహించి పై స్థాయి అధికారులకు నివేదిక పంపిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. సెప్టెంబర్ 16 మండల కేంద్రంలని 3 మీసేవ కేంద్రాలను తనిఖీలు నిర్వహించి నివేదిక జిల్లా అధికారులకు పంపించినట్లు తాహసిల్దార్ తెలిపారు. నివేదిక పంపించి 20 రోజులు కావస్తున్న ఇప్పటివరకు జిల్లా స్థాయి అధికారుల నుండి ఎటువంటి చర్యలు చేపట్టలేదు. దీని వెనక రెవెన్యూ అధికారుల హస్తమున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. మీసేవ కేంద్రాలు అనుమతులు ఒకరి పేరు ఉండగా నిర్వహించేది మరొకరు. కొన్ని కేంద్రాల్లో అయితే శిక్షణ లేని వారిని నియమించుకోవడంతో దరఖాస్తుల్లో తప్పులు ఉంటున్నాయి. యజమానులకు బదులు ఇతరులు నిర్వహిస్తుండటంతో సేవల ధరల పట్టికను అనుసరించడం లేదు. మీ సేవ అవినీతి పై దృష్టి సారిస్తే అనేక అవినీతి అక్రమాలు బహిర్గతమవుతాయి. మీసేవ కేంద్రాల్లో అక్రమాలను అరికట్టి సంక్రమంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## హైదరాబాద్ ఒమేగా హాస్పిటల్ వైద్యులతో పరీక్షలు

### ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి సీ అండ్ ఎండీ ఎన్. బలరాం ఆదేశాల మేరకు ఆదివారం ఆర్‌జీ-1ఏరియా సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్ ఆధ్వర్యంలో సింగరేణి ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ బి.అంబికా పర్యవేక్షణలో హైదరాబాద్ ఒమేగా హాస్పిటల్ వైద్యులతో గుండె, నరాలు, కిడ్నీ, యూరాలజీ వ్యాధులకు సంబంధించిన సింగరేణి ఉద్యోగులు..విశ్రాంత కార్మికులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.సింగరేణి హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ అంబికా మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య సేవలు హైదరాబాద్ కార్పొరేట్ హాస్పిటల్స్ ద్వారా నెలలో రెండుసార్లు సూపర్ స్పెషాలిటీ క్యాంపు నిర్వహించడం, సింగరేణి కార్మికులకు, విశ్రాంత కార్మికులకు వైద్యసేవలు అందించడం ఎంత గొప్ప విషయమన్నారు.ఈ సూపర్ స్పెషాలిటీ వైద్య సదుపాయాలని సింగరేణి కార్మికులు,విశ్రాంత కార్మికులు అధిక సంఖ్యలో హాజరై అనారోగ్య సమస్యలను డాక్టర్ల ద్వారా తగిన వైద్య పరీక్షలు చేయించుకోవటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం చంద్రశేఖర్, డివైసీఎంఓ డాక్టర్ ప్రసన్నకుమార్, ఒమేగా హాస్పిటల్ స్పెషలిస్ట్ డాక్టర్లు, సింగరేణి ఏరియా హాస్పిటల్ డాక్టర్లు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జీదుల శ్రీనివాస్, పీఓఏ మురళి, మార్టిన్ నిర్మలకుమారి, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మిషన్‌భగీరథ కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**రామగుండం, జనంసాక్షి :** అంతర్గాం మండలం మురుమూర్ మిషన్ భగీరథ పంప్ హౌస్‌లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు మూడు నెలలుగా వేతనాలు లేక అక్టోబర్ నుండి సమ్మె చేస్తున్నారు. సమ్మెలో ఉన్న కాంట్రాక్టు కార్మికులను కలసి సిఐటియు మద్దతు ప్రకటించింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, మండల కన్వీనర్ ఆడారి నర్సింగరావు మాట్లాడుతూ అసలే చాలీచాలని వేతనాలు అందులో నాలుగు నెలలుగా వేతనాలు లేకపోవడంతో కార్మికులు సమ్మె చేసే పరిస్థితి వచ్చిందని తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరా పండుగకు పూర్తిస్థాయిలో వేతనాలు చెల్లించకుండా ఒక నెల మాత్రమే చెల్లించి కాంట్రాక్టర్ కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని,జూలై నుండి సెప్టెంబర్ 3 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం. రామాచారి, ఆడారి నర్సింగరావు, నరేష్, సాగర్, బి.వెంకటేష్, రమేష్, తిరుపతి, పి. శంకర్,కె చంద్రశేఖర్, పి.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాల సంఘం నిర్వహణలో 'కాకా' జయంతి



**గోదావరిఖని, జనంసాక్షి** :రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మాల సంఘం నిర్వహణలో దివంగత మాజీ కేంద్ర మంత్రి వర్యులు గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి వేడుకలు ఆదివారం నిర్వహి ంచారు.మాల సంఘం జనరల్ సెక్రెటరీ మర్రి ఐలయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్బంగా మర్రి ఐలయ్య మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు పెన్షన్ వస్తుందంటే కేవలం వెంకటస్వామి దీవెనలు మాత్రమేనన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కాక వెంకటస్వామి జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహించాలని ఐలయ్య సూచించారు.ముందుగా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన పరిషత్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు, మాల సంఘం మాజీ అధ్యక్షులు పిట్టల వెంకటి, నంది నరేష్, సమన్వయకర్త తిగుట్ల మల్లయ్య, టీం సభ్యులు, మాల సంఘం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో కాకా జయంతి వేడుకలు



**ముత్తారం అక్టోబర్ 05(జనంసాక్షి)** మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) 96వ జయంతి వేడుకలను పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆదివారం రోజున రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరేన్ సాయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా కార్యాలయంలో అధికారులు సిబ్బంది కలసి వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం వెంకటస్వామి ఎంతో కృషి చేసారాని అన్నారు. అంతేకాకుండా కేంద్రం మంత్రిగా ఉన్న సమయంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు కార్మికుల కోసం నిరంతరం వెంకటస్వామి పాటుపడ్డారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిపివోలు భాస్కర్,కుమారస్వామి,కరుణాకర్, తోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మేడిపల్లిలో ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పద సంచాలన్



### సమాజ సర్వాంగినా వికాసమే ఆర్ ఎస్ ఎస్ ధ్యేయం

**మేడిపల్లి,అక్టోబర్ 5(జనంసాక్షి):** మండల కేంద్రంలో జరిగిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్యర్యంలో సంఘ శతాబ్ది సందర్భంగా ఆదివారం ఘనంగా విజయదశమి ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవంలో 50 మంది స్వయంసేవకులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా విభాగ్ సంఘ చాలక్ డా. భిమానాతి శంకర్ జి మాట్లాడుతూ దేశభక్తి హిందూ సంఘటన తోనే దేశ రక్షణ సాధ్యం అవుతుందని, మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలను మనం ఆచరిస్తూ మన ఇంట్లో ఆచరింప జేయాలని అన్నారు. సంఘం నిత్య శాఖల ద్వారా జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తుందని, అటువంటి మహోన్నత జాతీయవాద వ్యక్తుల ద్వారా దేశం విశ్వగురు స్థానం వైపు అడుగులు వేస్తుందన్నారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంఘం పలు రకాల విభాగాలతో సేవా భావంతో ప్రజలలో దాతృత్వాన్ని పెంపొందిస్తోందని అన్నారు. దేశంలో సమాజ పరివర్తన అనేది వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, ఆ పరివర్తనకు "పంచ పరివర్తన' కీలకమని అన్నారు. స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ ఈ ఐదు అంశాలు సమాజ మార్పుకు పునాది రాళ్ల అవుతాయని చెప్పారు. ఆసురుల మీద దైవీ శక్తి విజయం సాధించిన సందర్భమే విజయదశమి అని, చరిత్రలో ఎప్పుడేతే అధర్యం విస్తరిస్తుందో అప్పుడు మహానుభావులు అవతరిస్తారని, అదే క్రమంలో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ ఆర్.ఎస్.ఎస్ స్థాపనచేసి దేశంలో ధర్మ ప్రతిష్టాపనకు నాంది పలికారని వివరించారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడాలి పనిచేయాలి



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ స్థానిక క్యాంప్ కార్యాలయంలో అంతర్గాం మండల ముఖ్య నాయకులు, గ్రామ అధ్యక్షులతో ఆదివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని,గ్రామస్థాయి నుంచి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలు, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాలని, గెలుపు కోసం ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, ప్రజలతో ఎప్పటికప్పుడు సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యలు విన్న వెంటనే పరిష్కారం చూపే విధంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సూచించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలాన్ని మరింత పెంచేందుకు సమష్టిగా పనిచేయాలని ఆయన నేతలను, కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ వెంకటస్వామి జయంతి వేడుకలు



**యైటీంక్లయిన్ కాలని అక్టోబర్ 05 (జనంసాక్షి) :** స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి, పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు గడ్డం వెంకటస్వామి (కాకా) 96వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ చౌరస్తాలో ఆదివారం పట్టణ కాంగ్రెస్ శ్రేణులు కాకా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి. వెంకటస్వామి కృషి ఎంతో ఉందన్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో వెంకటస్వామి ప్రత్యక్షంగా, పరోక్షంగా కీలక పాత్ర పోషించారన్నారు. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధి నాయకత్వాన్ని ఒప్పించడంలో తనదైన శైలిలో కృషి జరిపారన్నారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డిని సైతం ఎదిరించి తెలంగాణ కోసం ఆరాటపడిన వ్యక్తి వెంకటస్వామియని కొనియాడారు. పేద ప్రజల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం వెంకటస్వామి చేసిన కృషిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని అన్నారు. అందుకే ఆయన వివేక్ వెంకటస్వామి, వినోద్‌లను ఎమ్మెల్యేలుగా, మరోవైపు మను మడు వంశీకృష్ణని ఎంపీగా ప్రజలు గెలిపించారని తెలిపారు. వారి గెలుపే వెంకటస్వామికి నిజమైన నివాళియని అభివర్ణించారు. బడుగు వర్గాలను బాగు చేయాలన్న వెంకటస్వామి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క-సారక్క గద్దెల పునర్నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ గోదావరి బ్రిడ్జి సమీపంలోని సమ్మక్క-సారక్క గద్దెలు పునర్నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పునర్నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులు కోరారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని సూచించారు.పనుల నాణ్యతను కాపాడుతూ గడువు లోపల పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ ప్రాంత భక్తుల రాకపోకలు ముఖ్యమైనవని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,కాంగ్రెస్‌పార్టీనాయకులుపాల్గొన్నారు.

## ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు ముస్తాబాద్‌లో



**ముస్తాబాద్ అక్టోబర్ 5 (జనం సాక్షి):**ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు ముస్తాబాద్ లో వర్షాన్ని కూడా లెక్కచేయకుండా స్వచ్ఛందంగా వందలాది మంది ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు తరలివచ్చి ఘనంగా నిర్వహించారు. ముస్తాబాద్ జెడ్పి ఉన్నత పాఠశాల నుంచి పురవీధుల గుండా పద సంచలన్ నిర్వహించారు దేశంలో హిందువుల ఐక్యత ఉన్నప్పుడే శాంతి సౌభాగ్యం అభివృద్ధి జరుగుతాయని ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సంఘ సంచాలకులు నిరంజన్ ఆచారి అన్నారరు 100 సంవత్సరాలుగా దేశ విదేశాల్లో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు అనేక సేవా కార్యక్రమాలు చేశారన్నారు ఈ కార్యక్రమంలో కంద కార్యవాహ కరుణాకర్ జిల్లా సహా కార్యవాహ పద్మా రెడ్డి, మాజీ జెడ్పిటిసి మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, జిల్లా వెంకటస్వామి, ఒరగంటి తిరుపతి, కరెడ్ల మల్లారెడ్డి, రమేష్ రెడ్డి, రాంగోపాల్ నరేష్ ,రమేషు ,శ్రీనివాసరావు ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

## విష జ్వరంతో మహిళ మృతి

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన మహిళ చిందం శారద(37) విష జ్వరంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శారద పది రోజుల నుంచి జ్వరంతో బాధపడు తున్నారు. పలు ఆసుపత్రులలో చికిత్స అందించినా జ్వరం తగ్గకపోవడంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. విష జ్వరంతో పాటు ఇన్ఫెక్షన్ ఎక్కువ కావడంతో అవయవాలు దెబ్బతిని ఆదివారం ఉదయం ప్రాణాలు విడిచారు.

# స్థానిక ఎన్నికల్లో భాజాపా అభ్యర్థులను ముందుండి గెలిపించాలి

## బిజెపి కార్యకర్తలకు నాయకుల సమావేశం



**గాంధారి, అక్టోబర్ 5 (జనం సాక్షి):** మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజాపా అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఆదివారం రోజు జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో సమిష్టిగా పనిచేసి జడ్పీటీసీతో ఎంపీటీసీ, సర్పంచ్ వార్డుమెంబర్ పదవులను కైవసం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల ఇంచార్జి, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు పాటిల్ మాట్లాడుతూ.. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకే టికెట్లు వస్తాయన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కష్టపడి పనిచేస్తే.. బిజెపిని గెలిపిస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీలు అమలు చేయలేదని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, పార్టీ ప్రధాన కార్యదర్శి రాంసింగ్ , మాజీ మండల అధ్యక్షులు సాయిబాబ, శివాజీ రావు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నాగిరెడ్డిపేట,అక్టోబర్ 5 జనం సాక్షి.** 1998 –1999 విద్యా సంవత్సరానికి పూర్వ విద్యార్థులు మండలంలోని మాసానిపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పూర్వ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించి ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు.చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరినొకరు గుర్తు చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేసుకున్నారు.25 సంవత్సరాల అనంతరం అందరూ ఒకే వేదిక మీదికి వచ్చి కలుసుకోవడం ఎంతో సంతోషాన్నంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాణిక్యమ్మ, విద్యార్థులు మహేష్ కుమార్, ప్రవీణ్ గౌడ్,సంగమేశ్వర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, సాయిలు,యేసు,మల్లేశం,రమేష్,మల్లవ్వ, సంఘవ్వ,ముత్యం,వేదవతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు..

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,అక్టోబర్ 05(జనంసాక్షి) :** కలెక్టరేట్లో సోమవారం నాడు (06.10.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు వినతులు ఇవ్వ దానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ ఎన్నికలు మాడల్ కోడ్ అమలులో ఉన్నందున అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలి

### జి వెంకట స్వామి (కాక) జయంతి వేడుకలలో

### పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,అక్టోబర్ 05(జనంసాక్షి) :** మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జి.వెంకట స్వామి (కాక) జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మారు మూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు జి.వెంకట స్వామి (కాక) కేంద్ర మంత్రిగా, వివిధ పదవులు చేపట్టి, ప్రజలకు సేవ చేశారని, అటువంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు.జి.వెంకట స్వామి అందించిన స్ఫూర్తితో మనందరం పని చేయాలని, విధులు నిర్వహించే సమయంలో అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మన ప్రాంతంలోని పేదలకు వెంకటస్వామి అనేక సేవలు అందించారని, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు.కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించి, పేదల అభ్యున్నతి కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని, తెలంగాణ సమాజం పడే బాధలను అర్థం చేసుకున్నారని, ప్రజల కష్టాల నివారణకు కృషి చేశారని అన్నారు.కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఎస్.సి. డెవలప్మెంట్ రవీందర్,జిల్లా క్రీడల అధికారి సురేష్ ,ఆర్డీవోలు గంగయ్య, సురేష్,కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్,కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు ప్రకాష్, కైవై ప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది,జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామరక్ష



కెసిఆర్ 24 గంటల కరెంటు ఇచ్చిండు. రైతుబంధు పథకం తెచ్చిండు. మిషన్ కాకతీయలో చెరువులు బాగు చేసిండు. ఈరోజు ప్రాజెక్టులు కట్టింది కేసీఆర్. పెండింగ్ ప్రాజెక్ట్ లు అన్ని పూర్తి చేసింది కేసీఆర్. పండించిన ప్రతి గింజను కొన్నది కేసీఆర్. 2014లో బిజెపి ఢిల్లీలో వచ్చింది. గోధుమలకు వరికి మద్దతు ధర 2014లో 1400 ఉండే. గోధుమల మద్దతు ధరను 169 రూపాయలు కేంద్రం మొన్న పెంచింది. ఈరోజు గోధుమల మద్దతు ధర 2585 రూపాయలు. వడ్లకు 2369 రూపాలు. 216 రూపాయలు వడ్ల కంటే గోధుమలకు ఎక్కువ మద్దతు ధర ఇచ్చింది. వాళ్ల దగ్గర పండే గోధుమలకు ఎక్కువ మద్దతు ధర ఇచ్చి మన దగ్గర పండే వరికి మద్దతు ధర తగ్గించారు.ఇప్పుడు ఎకరా మీద తెలంగాణ రైతు ఆరేడువేల రూపాయలు నష్టపోతున్నాడు. తెలంగాణ రైతులు ఇలా ఎన్ని కోట్ల రూపాయలు నష్టపోయి ఉంటారు. ఇదేనా బిజెపి చెప్పిన సబ్కా సాత్ సబ్కా వికాస్.

8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు బిజెపి అధిష్టానానికి ఎదురు మాట్లాడే దమ్ముందా. అదే బీఆర్ఎస్ ఉంటే మన హక్కుగా వచ్చే నిధులను తెలంగాణకు తెచ్చేవాళ్ళు. ఆంధ్రప్రదేశ్ కు స్పెషల్ ప్యాకేజ్ ఇచ్చినప్పుడు తెలంగాణకు ఎందుకు ఇవ్వరు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు గుండు సున్నా, మెడికల్ కాలేజీలు గుండు సున్నా. నవోదయ విద్యాలయాలు గుండు సున్న. చివరికి వడ్లకు మద్దతు ధర ఇయ్యమంటే మొండి చెయ్యి.

బిజెపికి ఓటేసినందుకు ఒక్కొక్క రైతు ఎకరానికి 7000రూపాయలనష్టపోతున్నారు.తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలంటే, పరిశ్రమలు పెట్టాలంటే నిధులు ఇయ్యరు. రైల్వే లైన్లకు నిధులు ఇవ్వరు. హైవే కోసం నిధులు ఇవ్వరు. ఐదేళ్ల నుంచి రీజినల్ రింగ్ రోడ్డుకి నిధులు ఇవ్వడం లేదు. ఈరోజు తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. రేపు వచ్చేది బీఆర్ఎస్ గవర్నమెంట్. రేపు తెలంగాణకు నిధులు రావాలంటే మన వాటా మనకు రావాలంటే మన ప్రాధాన్యత కోసం ఎంపీలను గెల్పించుకోవాలి. రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత పన్నులేసుడు తప్ప కొత్తవి ఇచ్చిందేమీ లేదు. మళ్ళీ భూముల ధరలు పడిపోయాయి. బీర్ల ధరలు, విస్కీ ధరలు పెంచిండు.ఆడోళ్ళకి ఫ్రీ బస్సు అన్నాడు. మొగోళ్లకు డబల్ టికెట్ కొడుతున్నారు. కేసీఆర్ తెచ్చిన పథకాలను బందు పెట్టిండు. న్యూట్రిషన్ కిట్టు బందు. కేసీఆర్ కిట్టు బందు. బతుకమ్మ చీరలు బంద్ అయినాయి. కెసిఆర్ ఉండంగా ఎట్ల ఇచ్చిండు రేవంత్ రెడ్డి ఎందుకు బంద్ చేసిండు. రేవంత్ రెడ్డిది కేవలం దోచుకునే ప్రభుత్వం. మళ్ల ఎటు చూసినా కెసిఆర్ రావాలనే గాలి మొదలైంది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ప్యాకేజి తెస్తా ప్యాకేజీ తెస్తా అన్నాడు. రేవంత్ రెడ్డి వచ్చి ప్యాకేజ్ ఇస్తా అన్నాడు. వరదలు వచ్చి రోజులు దాటినా ఒక్క రూపాయి అయినా రేవంత్ రెడ్డి ఇచ్చాడా. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10000 ఇస్తామన్నారు ఒక రూపాయి కూడా ఇవ్వలేదు. తొందర్లో కాంగ్రెస్ బాకీ కార్డులు కూడా నియోజకవర్గానికి వస్తాయి. ప్రతి ఇంటికి బాకీ కార్డులను చేర్చాలి. ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద నెలకు 2500 ఇస్తానన్నాడు. 22 నెలలు నిండినై. ఒక్కొక్క మహిళకు 55 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ బాకీపడింది.ఎవరైనా కాంగ్రెస్ వాడు ఊర్లకు వస్తే 55 వేల రూపాయలు ఇచ్చి మాట్లాడండి అని గల్ల పట్టి నిలదీయాలి. 200 పెన్షన్ 2000 చేసింది కేసీఆర్. పెన్షన్ 4000 చేస్తా అన్నాడు రేవంత్ రెడ్డి. అవ్వకిస్తా, తాతకిస్తా, కోడలికిస్తా అన్నాడు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో వృద్ధులకు 44వేల రూపాయలు బాకీ పడింది. రైతుబంధు 15000 ఇస్తా అన్నారు. 15000 ఇచ్చిందా కాంగ్రెస్ పార్టీ. పోయిన యాసంగికి 3 ఎకరాలకు ఇచ్చి మిగితా ఎగ్గొట్టిండు. కౌలు రైతుకి ఇస్తా, రైతుకి ఇస్తా అన్నాడు. రైతుకు లేదు కౌల్ రైతుకు లేదు. ఒక సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నాడు. 5000 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. రేవంత్ రెడ్డి అంటే చీఫ్ మినిస్టర్ కాదు కటింగ్ మాస్టర్. పథకాలు కటింగ్ పెడుతాడు. కేసీఆర్ కట్టిన బిల్డింగ్ లకు రిబ్బన్ కత్తిరిస్తారు. ప్రజలకు పాలేందో నీలేవో తెలిసిపోయింది. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా 100 సీట్లు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుంది. ఎవరెవరు అధికారులు పోలీసోళ్ళు ఇబ్బంది పెట్టిర్రో వాళ్ళందరి సంగతి చెప్తాం. పోలీసులు, అధికారులు జాగ్రత్తగా ఉండండి. పోయిన 10 ఏళ్లు ఊకున్నాం. ఈసారి అట్లుండదు. ఈసారి అభివృద్ధి చేస్తాం. ఎక్స్ట్రాలు చేసిన అధికారులకు వడ్డీతో సహ చెల్లిస్తాం. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన వాళ్లను అరెస్టు చేస్తున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలారా జాగ్రత్త.. కార్యకర్తలు ధైర్యంగా ముందుకు వెళ్ళండి. వచ్చేది బీఆర్ఎస్ పార్టీ. వివిధ మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

○ స్థానిక సంస్థల ఎన్నికల సన్నహాక సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

○ కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు మాజీ సర్పంచ్‌లు

**కోనరావుపేట(జనంసాక్షి):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. ఆదివారం కొనారావుపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య కమ్యూనిటిహాల్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పలు సూచనలను దిశా నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిధులు ఖర్చు చేస్తోందన్నారు.కార్యకర్తలు నాయకులు చెప్పే సూచనలు సలహాలు స్వీకరిస్తూ ముందుకు పోతామన్నారు..ప్రతి కార్యకర్త ఒక సైనికుడుగా పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు.ఈ ఎన్నికల్లో అవకాశం రానివారు ప్రస్తుతం అవకాశం వచ్చినా అభ్యర్థుల గెలుపునకు దోహదం చేయాలన్నారు..



ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం, వారు దిగజారి మాట్లాడే మాటలు పట్టించుకోకుండా ముందుకు పోవలన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేద ప్రజలకు అందేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రజలకు చేరువలో ఉండాలన్నారు.పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారు..ఎవరి గౌరవానికి భంగం వాటిల్లకుండా చూసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు..

**కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక**
మామిడిపల్లి మాజీ సర్పంచ్ కొక్కుల నర్సయ్య–భారత, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు సంకోజి సత్తయ్య,, శివంగలపల్లి మాజీ సర్పంచ్ సురేష్ లు సుమారు 50 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..



## 8వకాలనీ యాదవ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన హడాక్ కమిటీ సభ్యులు

**పెద్దపల్లి,అక్టోబర్ 05(జనంసాక్షి) :**
రామగుండం మున్సిపాలిటీ పరిధిలోని న్యూ మారేడుపాక 20డివిజన్లో ఆదివారం శ్రీ నాగుల మల్లికార్జున స్వామి ఆలయంలో 8వ కాలనీ యాదవ సంఘం రిజిస్ట్రేషన్ పూజా కార్యక్రమం అనంతరం సభ్యతనమోదుకార్యక్రమంలోహడక్ కమిటీఅధ్యక్షులు గడ్డం తిరుపతియాదవ్ ప్రధాన కార్యదర్శి దొరగాండ్ల సాంబమూర్తి యాదవ్ రేషవేనా కేశవులుయాదవ్ తో కలిసి రామగుండం నగర యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్ సభ్యత్వనమోదుకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ... యాదవ కుటుంబ సభ్యులను ఒకతాటిపైకి తీసుకువచ్చి కష్టసుఖాల్లోమేమున్నాము అనే భరోసాను కల్పించి నిరుపేద ప్రతిభ గల విద్యార్థులకు చదువులో ప్రోత్సాహం అందించి, త్వరలోనే పూర్తిస్థాయి కమిటీని ఏమి నియమించుకొని అన్ని రంగాలలో యాదవ కుటుంబ సభ్యులు ముందుండేలా ప్రోత్సహించుటకు సంఘ నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సంఘ అభివృద్ధికి మన ఐక్యతకు తోడ్పడాలని పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో కట్ల సత్యం యాదవ్, కొమ్మ కుమార్ యాదవ్, చెవ్వ మల్లయ్య, యాదవ్, పల్లె కొమురయ్య, యాదవ్, మల్లెత్తుల నాగరాజుయాదవ్ , తమ్మినవేనకుమార్ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, రాజన్న యాదవ్, సాయి కృష్ణ యాదవ్, కిరణ్ యాదవ్ రాహుల్ యాదవ్ సృజన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు
- కోదురుపాక లో బిజెపి స్థానిక సంస్థల ఎంపీటీసీ
- సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల సన్నాహక సమావేశం



**సుల్తానాబాద్,అక్టోబర్ 05(జనంసాక్షి) :**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు సర్పంచ్, ఎంపీటీసీలు, జడ్పిటిసి లను గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు కృషిచేసి సత్తా చాటాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్ పిలుపునిచ్చారు.ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని కొదురుపాక గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి సన్నాహక సమావేశం జరిగింది.ఈ కార్యక్రమనికి అతిధులుగా జిల్లా ప్రధానకార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ హాజరైనారు,వారు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని, ఎంపీటీసీ సర్పంచ్ వార్డు సభ్యులను,అన్ని గ్రామాల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకొని,ఎంపీపీ పీఠాన్ని కైవసం చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా జడ్పీటీసీ లను అత్యధికంగా గెలిపించుకొని, జిల్లా పరిషత్ చైర్మన్ కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు.దేశంలో మోడీ అభివృద్ధి చూసి ప్రజలు బిజెపి వైపే ఉన్నారని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మండల నాయకులు బుషణవేణి మనోహర్, సట్టు శ్రీనివాస్, చాతరాజు అజయ్, రామగిరి రాజకుమార్, సట్టు మహేందర్, నరేష్, చాతరాజు బాలాజీ, వెంకటేష్, బుషణవేణి సతీష్, మామిడి రాజు, ముప్పిడి మహేష్, కందుకూరి సుభాష్, కొండా రాకేష్,బాలాజీ, బోయిని రాకేష్, ముక్కెర రాజకుమార్, దాసరి బాలాజీతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకా సేవలు అందరికీ ఆదర్శం- న్యాతరి శ్రీనివాస్

**సుల్తానాబాద్,అక్టోబర్ 05(జనంసాక్షి) :**
కాంగ్రెస్ దిగ్గజం, సుదీర్ఘ అనుభవం కలిగిన తెలంగాణ,పోరాట యోధుడు, ఢిల్లీలో తెలంగాణ వాదనలు వినిపించి ఏఐసీసీ పెద్దలను ఒప్పించి మెప్పించిన మేధాశక్తి కలిగిన గొప్ప నేత స్వర్గీయ (కాకా)వెంకటస్వామని అంబేద్కర్ సంఘం నేత న్యాతరి శ్రీనివాస్ కొనియాడారు. ఆదివారం (కాకా) గడ్డం వెంకటస్వామి,96వ జయంతోత్సవ కార్యక్రమం మున్సిపల్ లోని వెంకటస్వామి విగ్రహం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించగా, హాజరైన అంబేద్కర్ సంఘం సీనియర్ నేత న్యాతరి శ్రీనివాస్ వెంకట్ స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో తనదైన శైలిలో పార్టీని నడిపించి ఏడుసార్లు పార్లమెంట్ సభ్యునిగా రెండుసార్లు కేంద్రమంత్రిగా పనిచేసే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేశారని కొనియాడారు. కార్మిక మంత్రిగా వెంకటస్వామి కార్మికుల పక్షాన పోరాడి వారికి అండగా నిలిచి కార్మిక నేతగా గుర్తింపు తెచ్చుకున్నాడని, దేశవ్యాప్తంగా కార్మిక నాయకుడు అంటే కాక వెంకటస్వామి అన్న పేరు ఉందని కొనియాడారు. కాకా ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని న్యాతరి శ్రీనివాస్ సూచించారు.





## మున్సిపల్ కార్యాలయంలో (కాకా) వెంకటస్వామి జయంతి వేడుకలు

**సుల్తానాబాద్,అక్టోబర్ 05(జనంసాక్షి) :**
స్వర్గీయ కేంద్ర మాజీ మంత్రి తెలంగాణ పోరాట యోధుడు (కాకా) గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆధ్వర్యంలో వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ ఎంపీగా కేంద్రమంత్రిగా దేశానికి సేవలు అందించిన వెంకటస్వామి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. తన చిరకాల కోరిక అయినా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం వెంకటస్వామి తు ది శ్వాస వరకు పోరాటం చేసి సఫలీకృతులు అయ్యారని స్పష్టం చేశారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, సిబ్బంది రమేష్, రాజ్ కుమార్, శివ తో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**కోనరావుపేట(జనంసాక్షి):**
స్థానిక సంస్థలు ఎన్నిక దృష్ట్యా ఆదివారం కోనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామంలో కోనరావుపేట బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో జడ్పీటీసీ ఎంపీటీసీ అభ్యర్థులకు దిశ నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు సూచనల మేరకు అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పార్టీ స్టేట్ కౌన్సిల్ నెంబర్ కోల కృష్ణ స్వామి,జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు, డిస్టిక్ కౌన్సిల్ నెంబర్ గొట్టే రామచంద్రం,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, పురుషోత్తం రావు,ఉప అధ్యక్షులు చింతల పరుశురాం,కార్యదర్శి వేల్పుల తిరుపతి,సోషల్ మీడియా కన్వీనర్ జలంధర్ దుర్గం తిరుపతి,మాజీ వైసిపి తీగల రవీందర్ గౌడ్,మాజీ పల్లి ముక్తా సర్పంచ్ జిన్నా అనిల్ , అసరీ దేవరాజు, చల్ల జితేందర్ రెడ్డి,కదర్ల వికాస్, తల్లపెల్లి సుమన్,యశోద రాజు వెలిశాల రవీందర్, దుర్గం తిరుపతి బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గోదల శ్రీనివాస్ రెడ్డికి నివాళులర్పించిన అంతటి అన్నయ్య గౌడ్

**ఎలిగేడు,అక్టోబర్ 05(జనంసాక్షి) :**
ఎలిగేడు మండలం భు ర హన్ మియా పేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత దివంగత గోదల శ్రీనివాస్ రెడ్డి ప్రథమ సంవత్సరకం ఆదివారం నిర్వహించగా, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోదల శ్రీనివాస్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గోదల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి మంచి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని, కొనియాడారు. ఆయన వెంట తిరుపతి గౌడ్ తో పాటు కుటుంబ సభ్యులు ఉన్నారు.